# ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన తేదీ : **14 -08-2024.**

## 78 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా ట్రాఫిక్ ఏర్పాట్లు.

ది:15-08-2024న ఉదయం 9 గంటలకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం విజయవాడలో జరుగు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ఇతర ముఖ్య అతిధులు వచ్చు సందర్భముగా ఈ క్రింది పేర్కొనబడిన ముఖ్య కూడళ్లలోప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండు నిమిత్తం 15.08.2024 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ ను వివిధ మార్గాలలో ప్రజల సౌకర్యార్థం దారి మళ్ళించడం జరుగుతుంది. కావున ప్రజలందరు సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

### ప్రజలకు సూచనలు:

1. ఉదయం 7 గంటల నుండి కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్ళు అన్నీ వాహనములను.
ఆర్.టి.సి. వై జంకన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్ చుట్టుగుంట – గుణదల – రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.
2. బెంజ్ సర్కిల్ వైపునుండి బందర్ రోడ్ లోనికి వచ్చు వాహనములను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం– స్క్యూ బ్రిడ్జ్- నేతాజీ బ్రిడ్జ్- బస్టాండ్ వైపుకి మళ్ళించడం జరుగుతుంది .
3. రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఎ. జంకన్ మరియు శిఖామణి సెంటర్ నుండి వెటరినరీ జంకన్ వరకు ఏ విధమైన వాహనములు అనుమతించబడవు.
4. బెంజ్ సర్కిల్ నుండి డి.సి.పి. బంగ్లా కూడలి వరకు( యం. జి. రోడ్ నందు ) ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతింపబడును.

### ఆర్. టి.సి. సిటీ బస్సులు మళ్లింపుల మార్గము:

1. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆర్.టి.సి "వై" జంకను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు ఆర్.టి.సి బస్సులు అనుమతించబడవు.
2. ఆర్.టి.సి. "వై" జంకను నుండి బందరు రోడ్డు మరియు రూట్ .నెం.5 లో వెళ్ళు ఆర్.టి.సి. సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడనుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లవలయును.

## ఆహ్వానితులకు ప్రత్యేక సూచనలు

"AA, A1, A2, B1, B2"పాస్ కలిగిన ఆహ్వానితుల సౌకర్యార్థం, వారి వాహనములు ఇందిరా గాంధీ స్టేడియంకు వచ్చు మార్గములు, ప్రవేశించవలసిన ద్వారములు మరియు పార్కింగ్ ప్రదేశములు ఈ క్రింది విధముగా కల్పించడమైనది.

1.''AA పాస్''కలిగిన వారు గేట్ నం. 3 (ఫుడ్ కోర్ట్) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయవలెను.

2. "A1, A2 " పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ నందు పార్కింగ్ చేయవలెను.

3. "B1, B2 మరియు పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు " పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి అచ్చట ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టేడియం కు ఎదురుగా వున్న అర్మేడ్ రిజర్వు గ్రౌండ్ నందు పార్క్ చేయవలెను.

4. స్కూల్ విద్యార్థులు , ఇతర ఆహ్వానితులు వాటర్ ట్యాంక్ రోడ్డు లోని గేటు నెం.6 మరియు 7 ద్వారా ప్రవేశించవలయును.

4. మీడియా మరియు పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియమ్ లోపలికి అనుమతించబడును. వీరు తప్పనిసరిగా ఫోటో అక్రీడేషన్ కార్డు కానీ ఫోటో ఐ.డి. కలిగిన కార్డ్ కానీ ధరించవలసినదిగా విజ్ఞప్తి

5. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 8 గంటల లోపు స్టేడియం వద్దకు చేరుకోవాలి .

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నియమ నిబంధనలను అనుసరించి జరుపుటకు ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది.